ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 2047 నాటికి వికసిత్ భారత్ దిశగా సాగిస్తున్న ప్రయాణంలో ఆరోగ్య సంరక్షణ, విద్య రెండు ముఖ్యమైన స్తంభాలుగా ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. కృత్రిమ మేధస్సును ఉపయోగించడంలో మానవ-కేంద్రీకృత, బాధ్యతాయుతమైన విధానాన్ని అనుసరించాలని భారత్ పిలుపునిచ్చింది.
3. రియాద్, సౌదీ అరేబియాలోని పౌర, ఆర్థిక, ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని కొనసాగుతున్న దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది.
4. మొట్టమొదటి బిమ్‌స్టెక్ అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లు ఈరోజు భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో ప్రారంభమవుతాయి.

PREZ ON HOMOEOPATHY

హోమియోపతి విశ్వసనీయతను పెంపొందించడానికి శాస్త్రీయ పరిశోధన, రోగుల భద్రతను బలోపేతం చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణంలో ఆరోగ్య సంరక్షణ, విద్య రెండు ముఖ్యమైన స్తంభాలుగా ఉండాలని పేర్కొన్నారు. భువనేశ్వర్‌లోని డాక్టర్ అభిన చంద్ర హోమియోపతిక్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్‌లో జరిగిన హోమియోపతిపై జాతీయ శాస్త్రీయ సదస్సులో రాష్ట్రపతి ప్రసంగిస్తు.. హోమియోపతి భవిష్యత్తు శాస్త్రీయ సమగ్రత, పరిశోధన, క్లినికల్ ఆధారాలతో ముందుకు సాగాలని చెప్పారు. బహుళ-కేంద్ర క్లినికల్ అధ్యయనాలు, క్రమబద్ధమైన పరిశోధనలు, పారదర్శక నివేదికలు, వైద్య సంస్థల మధ్య మరింత సహకారం అవసరమని అన్నారు. సాంకేతిక పురోగతిని, సమకాలీన బోధనా పద్ధతులను అందిపుచ్చుకోవాలని హోమియోపతి సంస్థలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

S/B – DROUPADI MURMU

NSD

INDIA - UNSC

సంఘర్షణల సమయంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా కృత్రిమ మేధస్సును ఉపయోగించడంలో మానవ-కేంద్రీకృత, బాధ్యతాయుతమైన విధానాన్ని అనుసరించాలని భారత్ పిలుపునిచ్చింది. మానవ విచక్షణ, పర్యవేక్షణ ఎల్లప్పుడూ ప్రధానంగా ఉండాలని చెప్పింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీష్ పర్వతనేని మాట్లాడుతూ... వేగవంతమైన సాంకేతిక పురోగతి- సంఘర్షణల స్వరూపాన్ని మారుస్తోందని, కొత్త భద్రతా సవాళ్లను సృష్టిస్తోందని అన్నారు.

కృత్రిమ మేధస్సు, స్వయంప్రతిపత్తి వ్యవస్థలు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వంటి సాంకేతికతలు ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ద్వారా సంఘర్షణలను నివారించడానికి, శాంతి పరిరక్షణ కార్యకలాపాలను మెరుగుపరచడానికి, పౌరులు, మానవతావాద కార్యకర్తలను రక్షించడానికి సహాయపడతాయని పేర్కొన్నారు. అయితే, ఉగ్రవాద బృందాలు, ప్రభుత్వరంగేతర శక్తులు ఏఐని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని అన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా, స్వయంప్రతిపత్తి ఆయుధాలకు సంబంధించిన నిర్ణయాలకు మానవులే బాధ్యత వహించాలని కూడా ఆయన స్పష్టం చేశారు.

BYTE - HARISH PARVATHANENI

NSD

NSA DOVAL-MALDIVES

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నిన్న మాల్దీవులలో జరిగిన ఎనిమిదవ కొలంబో భద్రత సదస్సు సందర్భంగా మాల్దీవుల రక్షణ, జాతీయ సేవా మంత్రి హసన్ రషీద్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్, మాల్దీవుల మధ్య రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేసే మార్గాలపై ఇరు పక్షాలు చర్చించాయి. మాల్దీవులలోని భారత హైకమిషన్ ఈ

సమావేశం వివరాలను పంచుకోగా, తమ రక్షణ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఇరు దేశాలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయి. అంతకుముందు, సెప్టెంబర్ 30న భారత్ వర్చువల్ విధానంలో CSC తొమ్మిదవ డిప్యూటీ NSA-స్థాయి సమావేశానికి ఆతిథ్యం ఇచ్చింది.

NSD

JITENDRA SPACE CONCLAVE

భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ, ఒక దశాబ్దం లోపే 40 నుండి 45 బిలియన్ డాలర్లకు చేరుకోనుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన ఐదవ భారత అంతర్జాతీయ అంతరిక్ష సదస్సు 2026లో ప్రసంగిస్తూ ఆయన... భారత అంతరిక్ష వ్యవస్థ కేవలం కొన్నేళ్లలోనే ఒక అంకెకు పరిమితమైన స్టార్టప్‌ల నుండి దాదాపు ఐదు వందల కంపెనీలకు విస్తరించిందని చెప్పారు. దేశంలో చేపట్టిన సంస్కరణలు అపారమైన వ్యాపార, సాంకేతిక సామర్థ్యాన్ని ఈ పరిణామాలు నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ఏర్పాటు, ఆ తర్వాత ఇన్-స్పేస్ సృష్టి, ప్రైవేట్ రంగానికి అంతరిక్ష రంగాన్ని తెరవడం భారత అంతరిక్ష ప్రయాణంలో ఒక నిర్ణయాత్మక మలుపు అని డాక్టర్ సింగ్ అన్నారు. ఇటీవలి దశాబ్దాలలో తీసుకున్న అత్యంత పరివర్తనాత్మక విధాన నిర్ణయాలలో ఈ సంస్కరణలు ఒకటని ఆయన అభివర్ణించారు.మౌలిక సదుపాయాలు, నిర్మాణం, కమ్యూనికేషన్, విద్య, ఆరోగ్య సంరక్షణ, రైల్వేలు, రక్షణ రంగాలతో సహా దాదాపు ప్రతి మంత్రిత్వ శాఖలోనూ అంతరిక్ష సాంకేతికతకు ఉపయోగాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

NSD

INDIA RIYADH ATTACK

నిన్న రియాద్‌లోని ఆర్థిక జిల్లాలో ఉన్న ఒక టవర్‌పై జరిగిన దాడిని, అలాగే సౌదీ అరేబియాలోని పౌర, ఆర్థిక, ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని కొనసాగుతున్న దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడులు పౌరుల ప్రాణాలకు తీవ్ర ముప్పు కలిగిస్తున్నాయని, సౌదీ అరేబియా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తున్నాయని, అలాగే ప్రాంతీయ భద్రత, స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. రియాద్ ఆర్థిక జిల్లాపై జరిగిన దాడిలో గాయపడిన వారిలో ఇద్దరు భారతీయులు కూడా ఉన్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

గాయపడిన వారికి, వారి కుటుంబాలకు - రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తోందని తెలిపింది. ఇటువంటి దాడులను తక్షణమే నిలిపివేయాలని భారత్ కోరింది. సౌదీ అరేబియా ప్రజలు, ప్రభుత్వానికి తన దృఢమైన సంఘీభావాన్ని పునరుద్ఘాటించింది. సౌదీ అరేబియా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, అక్కడి పౌరులు, నివాసితుల భద్రతను కాపాడటంలో ఆ దేశానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. ఆ ప్రాంతంలో వీలైనంత త్వరగా శాంతి, సాధారణ పరిస్థితులు నెలకొనాలని భారత్ ఆకాంక్షించింది.

NSD

WHO-CONGO

ప్రపంచ ఆరోగ్య సంస్థ సిబ్బంది, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు, ఇతర సహాయక సిబ్బందిని ఇటూరి ప్రావిన్స్ లోని ఒక ఆసుపత్రి నుండి సురక్షితంగా తరలించారు. ఆ ప్రాంతంలో తీవ్రమైన ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ బృందం మూడు రోజులకు పైగా ఆసుపత్రి లోపలే తలదాచుకుంది. ఈ తరలింపు వివరాలను WHO డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ప్రకటించారు. మరోవైపు, భద్రతా ముప్పు పెరుగుతున్న కారణంగా WHO తన ఎబోలా సహాయక బృందాన్ని తాత్కాలికంగా వేరే

చోటుకు మార్చింది. ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, వైద్య సిబ్బంది, ఎబోలా సహాయక బృందాలు, మానవతావాద సిబ్బందిని అన్ని వేళలా రక్షించాలని టెడ్రోస్ చెప్పారు.

NSD

BIMSTEC U23 ATHLETICS

మొట్టమొదటి బిమ్‌స్టెక్ అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లు ఈరోజు భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో ప్రారంభమవుతాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలలో ఆరు దేశాలు, 32 పతక విభాగాలు ఉంటాయి. బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, శ్రీలంక, మయన్మార్, భారత్ తో సహా ఆరు దేశాల నుండి 200 మందికి పైగా అథ్లెట్లు ఇందులో పాల్గొంటారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో, ఒడిశా రాష్ట్ర సంబంధిత శాఖల సహకారంతో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ బిమ్‌స్టెక్ క్రీడలను నిర్వహిస్తోంది. ఇటీవల లూధియానాలో ముగిసిన అండర్-23 ఇండియన్ ఓపెన్, చెన్నైలో జరిగిన జూనియర్ నేషనల్స్ నుండి ఎంపిక చేసిన 70 మంది సభ్యుల బృందాన్ని భారత్ బరిలోకి దించుతోంది.

NSD

CHESS - WORLD CHAMPIONSHIP

జెనీవాలో నిన్న జరిగిన ఫిడే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ ప్రారంభ గేమ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌కు చెందిన దొమ్మరాజు గుకేశ్, ఉజ్బెకిస్తాన్‌కు చెందిన జవోఖిర్ తో గేమ్‌ను డ్రాగా ముగించాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 14 క్లాసికల్ గేమ్‌లు ఉంటాయి. ముందుగా ఏడున్నర పాయింట్లు సాధించిన ఆటగాడు టైటిల్‌ను గెలుచుకుంటాడు. ఒకవేళ పాయింట్లు సమమైతే, తక్కువ నిడివి గల టై-బ్రేక్ గేమ్‌ల ద్వారా విజేతను నిర్ణయిస్తారు.

NSD

BISHAL::JATIN DP-I 25.11.2026
PREZ ON HOMOEOPATHY

President Droupadi Murmu today called for strengthening scientific research, evidence-based evaluation and patient safety to enhance the credibility of homoeopathy. She said healthcare and education must remain the two important pillars of India's journey towards Viksit Bharat by 2047.

Addressing the National Scientific Convention on Homoeopathy at Dr Abhinna Chandra Homoeopathic Medical College and Hospital in Bhubaneswar on the last day of her two-day visit to home state Odisha, the President emphasised that the future of Homoeopathy must be guided by scientific integrity, rigorous research and clinical evidence.

She called for multicentric clinical studies, systematic research, transparent reporting and greater collaboration among medical institutions. Highlighting the transformative role of Artificial Intelligence, digital health technologies and modern research, she urged Homoeopathic institutions to embrace technological advancements and contemporary teaching methods.

The President also stressed that compassion, patient safety and human dignity must remain at the heart of healthcare. Emphasising the importance of rural healthcare and education, she said greater attention must be given to improving access to these essential services for people in villages. She expressed confidence that the convention would promote scientific dialogue, institutional partnerships and a new generation of competent and socially responsible healthcare professionals.

<><><>Prakash Dash/Bhubaneswar/MAIL/1120 HRS

BISHAL DP-I 25-11-2026
INDIA RIYADH ATTACK

India strongly condemned the attack on one of the towers of the financial district in Riyadh yesterday, as well as continued attacks targeting civilian, economic and energy infrastructure in Saudi Arabia. In a statement, the Ministry of External Affairs said that these attacks seriously endanger civilian lives, violate the sovereignty of Saudi Arabia, and undermine regional security and stability. The Ministry informed that two

Indians are among those injured in the attack on Riyadh's financial district.

It said that the Embassy of India in Riyadh is providing all possible assistance to the injured and their families. New Delhi called for immediate cessation of such attacks. It reiterated its firm solidarity with the people and Government of Saudi Arabia. It reaffirmed unwavering support to Saudi Arabia in safeguarding its sovereignty, territorial integrity, and the security and safety of its citizens and residents. India expressed hope that peace and normalcy will return to the region at the earliest.

AKSHIT/1002HRS

SHUKLA MP-II 25.11.2026

INDIA - UNSC

India has called for a human-centric and responsible approach to the use of emerging technologies, especially Artificial Intelligence, in conflict situations. It has stressed that human judgement and oversight must always remain central.

Speaking at a UN Security Council debate, India's Permanent Representative to the United Nations, Ambassador Harish Parvathaneni, said rapid technological advancements are changing the nature of conflicts and creating new security challenges.

(BYTE - HARISH PARVATHANENI)

He said technologies such as Artificial Intelligence, autonomous systems and digital platforms can help prevent conflicts through early warning systems, improve peacekeeping operations and protect civilians and humanitarian workers.

However, he cautioned against the misuse of AI by terrorist groups and non-state actors. He also stressed that humans must remain responsible for decisions involving autonomous weapons, in line with international law.

(BYTE - HARISH PARVATHANENI)

The Indian envoy further called for equal access to emerging technologies, particularly for developing countries, and warned against growing inequalities between developed nations and the Global South.

Highlighting India's commitment to responsible AI development, he referred to the AI Impact Summit held in New Delhi in February, where more than 90 countries endorsed the New Delhi Declaration.

He said technology should serve humanity, strengthen international

cooperation and contribute to lasting peace, adding that it may support human judgement but must never replace it.

MAYUR/ANI/0740

SHUKLA MP-II 25.11.2026

BIMSTEC U23 ATHLETICS

The first-ever BIMSTEC Under-23 athletics championships will begin today at the iconic Kalinga Stadium in Bhubaneswar. The three-day track and field competition will feature six nations and 32 medal events. It will bring together more than 200 athletes from six nations - Bangladesh, Bhutan, Nepal, Sri Lanka, Myanmar and hosts India. The BIMSTEC meet is being conducted by the Athletics Federation of India (AFI) under the auspices of the Union Ministry of External Affairs and Union Ministry of Youth Affairs and Sports in collaboration with its counterparts in Odisha. India is fielding a 70-member contingent, chosen from the recently concluded Under-23 Indian Open in Ludhiana and the Junior nationals in Chennai. The 32 medal events, evenly distributed among men and women, will see 210 athletes in action.

CB/IANS/0709

SHUKLA MP-II 25.11.2026

NSA DOVAL-MALDIVES

National Security Advisor (NSA) Ajit Doval met Maldives' Minister of Defence and National Service, Hassan Rasheed, on the sidelines of the eighth Colombo Security Conclave (CSC) NSA-level meeting in Maldives yesterday. During the meeting, the two sides discussed ways to strengthen defence and security cooperation between India and the Maldives. The High Commission of India in the Maldives shared the details of the meeting, while the Maldives' Ministry of Defence and National Security stated that the meeting reaffirmed both countries' commitment to further strengthening their defence partnership. Earlier, on September 30, India hosted the ninth Deputy NSA-level meeting of the CSC virtually, during which the member states reiterated their commitment to enhancing cooperation on key security issues in the Indian Ocean Region.

CB/IANS/0720

SHUKLA MP-II 25.11.2026

CHESS - WORLD CHAMPIONSHIP

In Chess, Defending champion Dommaraju Gukesh of India played out a draw with challenger Javokhir Sindarov of Uzbekistan in the opening game of the FIDE World Championship in Geneva yesterday.

Playing with the black pieces, Gukesh initially came under some pressure but showed excellent calculation and composure to hold his position. Despite being short of time, he found the right moves to secure a draw. Sindarov tried to create winning chances by sacrificing a pawn, but Gukesh defended accurately, and the players eventually agreed to a draw after repeated positions.

Gukesh will play with the white pieces in the second game. The championship consists of 14 classical games. The first player to score seven-and-a-half points will win the title. If the scores are level, shorter-format tie-break games will decide the winner. The total prize fund for the championship is 2.5 million US dollars.

MAYUR/PTI/0502

BISHAL DP-II 25.11.2026

WHO-CONGO

World Health Organization personnel, officials from the Democratic Republic of Congo's Health Ministry and other responders have been safely evacuated from a hospital in Ituri Province. The team had been sheltering inside the hospital for more than three days amid intense fighting in the region. WHO Director-General Tedros Adhanom Ghebreyesus announced the evacuation. Meanwhile, the WHO has temporarily relocated its Ebola response team from Mongbwalu due to growing security threats. Mr. Tedros stressed that healthcare facilities, medical workers, Ebola responders and humanitarian personnel must be protected at all times.

<><><>GAURAV/ANI/1002 HRS

JITENDRA SPACE CONCLAVE

Science and Technology Minister Dr Jitendra Singh today said that India's space economy, currently valued at nearly 9 billion US Dollars, is set to grow to 40 to 45 billion US Dollars in less than a decade. Addressing the

fifth India International Space Conclave 2026 in New Delhi, he said India's space ecosystem has expanded from single-digit startups to nearly five hundred companies in just a few years. The Minister added that the developments demonstrate how the reforms initiated under Prime Minister Narendra Modi have unlocked the country's immense entrepreneurial and technological potential.

Dr Singh said that the establishment of New Space India Limited (NSIL), followed by the creation of IN-SPACe and the opening up of the space sector to private participation, marked a decisive transformation in India's space journey. He also described these reforms as among the most transformative policy decisions in recent decades.

Citing the PM Gati Shakti National Master Plan, he said space-based applications help improve infrastructure planning, maintain project timelines, reduce costs and minimise wastage and leakages. He also said that space technology has applications across virtually every Ministry, including infrastructure, construction, communication, education, healthcare, railways and defence.